# విద్య, వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దుతా

- పరకాల పట్టణ అభివృద్ధికి కృషి
- సీఎం దృష్టికి తీసుకెళ్లి ఉన్నత విద్యా సంస్థలు నెలకొల్పేలా చర్యలు
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
- వ్యాపార, వాణిజ్య సంఘాలతో సమావేశం

పరకాల, డిసెంబర్ 13: పరకాలను విద్య, వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాలకు చెందిన వ్యాపార, వాణిజ్య సంఘాల నాయకులు, వ్యాపారులతో ఆయన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో నెలకొన్న సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు. పరకాల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాపారుల సహకారంతో పరకాలను మరింత అభివృద్ధి చేస్తానన్నారు. అంతేకాకుండా పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ కేంద్రమైన పట్టణంలో ఉన్నత విద్యా సంస్థలను నెలకొల్పేందుకు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చిస్తానని, పరకాలను వ్యాపార, వాణిజ్య కేంద్రంగా రూపుదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటానని హామీ ఇచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు దొమ్మటి సాంబయ్య, వ్యాపారులు పాల్గొన్నారు.

### పరకాలలో సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలి

పాత తాలూకా కేంద్రమైన పరకాలలో సబ్ కోర్టును ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ పరకాల అధ్యక్షుడు ఒంటేరు చంద్రమౌళి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే రేవూరిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. పరకాల మున్సిపాలిటీ, రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఉండడంతో సబ్ కోర్టు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రావణ్‌కుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రేవూరికి వినతిపత్రం అందజేస్తున్న వ్యాపారులు

### రేవూరిని కలిసిన పీఆర్‌టీయూ నాయకులు

నడికూడ: పీఆర్‌టీయూ టీఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని పరకాల క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండల తిరుపతిరెడ్డి, పరీత శ్రీహరి, పరకాల మండల అధ్యక్ష, కార్యదర్శులు మోడెం రాజేందర్‌బాబు, గొల్ల రాజ్‌కుమార్, దగ్గు తిరుపతిరావు, మంత్రి శ్రీనివాస్, కొమ్మిడి రామన్న, చిలువేరు సురేందర్, శంకర్, గొరిశెట్టి శ్రీధర్, నడికూడ మండల కార్యదర్శి అచ్చ సుదర్శన్, సతీశ్, దొమ్మటి భద్రయ్య, మామునూరి రాజన్న, జిల్లెళ్ల కుమారస్వామి, ఆత్మకూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు అబ్బు బుచ్చిరెడ్డి, రేవూరి రాంరెడ్డి, సోమయ్య, శ్రీనివాస్, నరెడ్ల శ్రీధర్, ప్రభాకర్, మంత్రి లింగమూర్తి, ఆలూరి రమేశ్, బోయిని విజయ్, గోవిందు సత్యనారాయణ, సీఆర్పీలు రమేశ్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు శ్రీనివాస్, అశోక్, ఎస్తర్ పాల్గొన్నారు.


సురేఖను సన్మానిస్తున్న టీఎన్జీవోస్ నాయకులు

## మంత్రిని కలిసిన టీఎన్జీవోస్ కార్యవర్గం

ఖిలావరంగల్, డిసెంబర్ 13: హైదరాబాద్‌లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను జిల్లా టీఎన్జీవోస్ కార్యవర్గం బుధవారం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల రాంకిషన్, ప్రధాన కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సహాధ్యక్షుడు హేమా నాయక్, ఉపాధ్యక్షుడు గద్దల రాజు, శంకేశి రాజేశ్, నాగేశ్వర్‌రావు, ఇంద్రసేనారెడ్డి, కిషన్, శ్యామ్, చిరంజీవి పాల్గొన్నారు. అలాగే, వరంగల్ నగర కాంగ్రెస్ నాయకులు శ్రీరాం రాజేశ్, బత్తుల నవీన్‌కుమార్ మంత్రి సురేఖను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



ఎన్‌సీసీ కేడెట్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపాల్

## ఎల్బీ కాలేజీ ఎన్‌సీసీ కేడెట్ల ర్యాలీ

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 13: ఎల్బీ కళాశాలలోఎన్‌సీసీ ఆర్మీ పదో తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో '2023–24ను అంతర్జాతీయ ఇయర్ మినరల్స్ సంవత్సరం'గా ప్రకటించిన సందర్భంగా బుధవారం కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేసి ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆర్మీ ఆఫీసర్ సందీప్ మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యవంతమైన సమాజం తయారు కావడానికి అంతర్జాతీయ మినరల్స్ సంవత్సరంగా 2023 –24ను ప్రకటించిన విషయాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ సదానందం, హవల్దార్ సందీప్, మధుకర్‌రావు, ఓంశ్రీ, నేహశ్రీ, పవన్, రాధిక, భరత్, సంతోషి, సృజన, శ్రుతి, రజినీకాంత్, భాస్కర్, వర్షిణి, భాగ్యలక్ష్మి, వినీత, విద్య, సుప్రియ, జగదీశ్ పాల్గొన్నారు.

### హెల్త్ సబ్‌సెంటర్‌కు స్థలం కేటాయించాలి

రాయపర్తి, డిసెంబర్ 13: పెర్కవేడులో హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని సర్పంచ్ తారాశ్రీ రాజబాబు కోరారు. ఈ మేరకు బుధవారం ఆమె తహసీల్దార్ ఎం శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందించారు. గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసి టెండర్ పిలిచినట్లు చెప్పారు.

### స్క్రీనింగ్ క్యాంపును వినియోగించుకోవాలి

గిర్మాజీపేట, డిసెంబర్ 13: బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ దవాఖాన, సమగ్ర శిక్ష వరంగల్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా విద్యాశాఖ కార్యాలయం పక్కన ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న గ్రహణ మొర్రి స్క్రీనింగ్ క్యాంపును బాధితులు వినియోగించుకోవాలని డీఈవో డీ వాసంతి సూచించారు. ఈ శిబిరం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని, 6 నెలల వయస్సు నుంచి 50 ఏండ్ల వయస్సు గలవారికి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

### 'క్లినికల్ ఫార్మసీ రంగంలో పరిజ్ఞానం పెంచుకోవాలి'

కరీమాబాద్, డిసెంబర్ 13: విద్యార్థులు క్లినికల్ ఫార్మసీ రంగంలో విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని ఫాదర్ కొలంబో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ చైర్మన్, వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుముల బాల అన్నారు. తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాల చైర్మన్ తాళ్ల మల్లేశం ఆధ్వర్యంలో బుధవారం మెడికేర్ వైద్యశాలలో అంతర్జాతీయ క్లినికల్ ఫార్మసీ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో అమెరికాలోని థింక్ రోమన్ వెంచర్స్ సీఈవో డాక్టర్ అశ్విన్‌ధర్, కేయూ ఫార్మసీ కళాశాల డీన్ ప్రొఫెసర్ నర్సింహారెడ్డి, హైదరాబాద్‌లోని కాంటినెంటల్ హాస్పిటల్ మెడికల్ అండ్ ఎడ్యుకేషన్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ విజయ్, మెడికేర్ ఆసుపత్రి డైరెక్టర్ చిన్నపరెడ్డి, వైద్యులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

### 18న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం

కరీమాబాద్, డిసెంబర్ 13: ఉర్సులోని నాగేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 18న నిర్వహించనున్న వల్లీ–దేవసేనాసమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలయ కార్యనిర్వాహణాధికారి కమల కోరారు. బుధవారం ఆమె కరపత్రాలు ఆవిష్కరించారు. స్వామి వారి కల్యాణం చేయాలనుకునే వారు ఆలయంలో సంప్రదించాలని కోరారు. ఆమె వెంట ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీరామశర్మ, సిబ్బంది ఉన్నారు.

### మానవ హక్కులను కాపాడాలి

నర్సంపేట, డిసెంబర్ 13: మానవ హక్కులను కాపాడాలని ప్రతిభ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్ అన్నారు. మంగళవారం నర్సంపేటలోని బాలాజీ బాలికల జూనియర్ కళాశాలలో మానవ హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1948కి పూర్వం ఉన్న ప్రపంచంలోని మానవుల దుర్భర జీవితాలను మార్చడానికి ఐక్యరాజ్య సమితి హక్కులు కల్పించిందన్నారు. ఈ హక్కుల ద్వారానే అందరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారన్నారు. స్వయంకృషి సంస్థ అధ్యక్షుడు ప్రభాకర్, ఛాయ సంస్థ అధ్యక్షుడు డేవిడ్, స్వేచ్ఛశ్రీ సంస్థ అధ్యక్షురాలు వసంత పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి: డీఆర్డీవో


సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న డీఆర్డీవో సంపత్‌రావు

గీసుగొండ, డిసెంబర్ 13: మహిళల్లో ఉన్న నైపుణ్యాలను వెలికితీయడానికే కుట్టుశిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు డీఆర్డీవో సంపత్‌రావు అన్నారు. మరియపురం గ్రామంలో డీఆర్డీఏ, హసన్‌పర్తిలోని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ(ఆర్‌ఎస్‌ఈటీఐ) ఆధ్వర్యంలో సర్పంచ్ అల్లం బాలిరెడ్డి సహకారంతో గ్రామంలో 30 రోజులపాటు కుట్టు శిక్షణ పొందిన ఈజీఎస్ కూలీలకు బుధవారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఆర్డీవో హాజరై మాట్లాడుతూ సర్టిఫికెట్లు పొందిన వారికి బ్యాంకులు రూ. 50 వేల వరకు ముద్ర రుణాలు, పొదుపు సంఘాల్లో సభ్యులైన వారికి శ్రీనిధి నుంచి రూ. 2 లక్షల వరకు రుణసాయం అందిస్తాయన్నారు. కుట్టుశిక్షణ పొందిన మహిళలకు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. సర్పంచ్ అల్లం బాలిరెడ్డి తన సొంత ఖర్చులతో మహిళలకు కుట్టుశిక్షణ అందించారు. కార్యక్రమంలో అదనపు డీఆర్డీవో వసుమతి, ఎంపీడీవో వీరేశం, సర్పంచ్ అల్లం బాలిరెడ్డి, జేడీఎం సుజాత, ట్రైనర్ స్వరూప, కార్యదర్శి స్వప్న పాల్గొన్నారు.

## ఓసిటీ మైదానంలో దివ్యాంగులకు క్రీడా పోటీలు


క్రీడా పోటీల్లో పాల్గొన్న దివ్యాంగులు

కాశీబుగ్గ, డిసెంబర్ 13: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఓసిటీ మైదానంలో బుధవారం దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీడబ్ల్యూవో శారద జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. దివ్యాంగుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఐక్యరాజ్యసమితి దివ్యాంగుల దినోత్సవం జరిపేందుకు మార్గదర్శకాలు రూపొందించిందని, 1995 దివ్యాంగుల చట్టం ప్రకారం ఏడు రకాల దివ్యాంగులను గుర్తించగా, 2016లో 21 రకాల దివ్యాంగులను గుర్తించినట్లు చెప్పారు. క్రీడల్లో 10 నుంచి 16 ఏళ్లలోపు జూనియర్ విభాగం, 17 నుంచి 35 ఏళ్లలోపు సీనియర్ విభాగంగా గుర్తించి దివ్యాంగులకు పరుగు పందేలు, జావలిన్ త్రో, షాట్‌పుట్, క్యారమ్స్, చెస్ నిర్వహించినట్లు చెప్పారు. గ్రేటర్ వరంగల్ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా సహకారంతో క్రీడాకారులకు మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో డీఎస్‌డీవో సత్యవాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, టీచర్లు, పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ కార్తీక్, దివ్యాంగుల కమిటీ సభ్యులు అంబటి రాజేందర్, బండి చక్రపాణి, సతీశ్, రాజు, రవీందర్, వెంకటేశ్వర్లు, పీఈటీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడికి ఘనంగా వీడ్కోలు

శాయంపేట డిసెంబర్ 13: నేరేడుపల్లి ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు సమ్మిరెడ్డి బదిలీపై వెళ్లడంతో ఆయనకు బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కరుణాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థులు సమ్మిరెడ్డిని సత్కరించారు. అలాగే, బదిలీపై వచ్చిన తెలుగు ఉపాధ్యాయుడు సుధాకర్‌ను విద్యార్థులు, ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో పూర్వ హెచ్‌ఎం సత్యనారాయణ, టీచర్లు రామకృష్ణ, సుచరిత, దినేశ్వర్, రవికాంత్, సునీత, రాజేశ్వర్, శంకర్ పాల్గొన్నారు.


నృత్య ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

## మార్కెట్ పనులను త్వరగా పూర్తి చేయాలి


నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కమిషనర్

కాశీబుగ్గ, డిసెంబర్ 13: నిర్దేశిత గడువులోగా వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. లక్ష్మీపురంలో నిర్మాణంలో ఉన్న మార్కెట్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రూ. 24 కోట్లతో మార్కెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట డీఈ రవికిరణ్, ఏఈలు హబీబ్, ముజామిల్‌ఖాన్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, సుధాకర్, మహేశ్ పాల్గొన్నారు.

### అభివృద్ధి పనుల పరిశీలన

కరీమాబాద్: గ్రేటర్ వరంగల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా బుధవారం అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. శంభునిపేట నాగమయ్య ఆలయ సమీపంలో నిర్మించిన సీసీరోడ్డు, శంభునిపేటలో సీసీరోడ్డు, డ్రైనేజీ పనులు, కరీమాబాద్‌లోని పలు కమ్యూనిటీ హాళ్లను బిల్లుల చెల్లింపు కోసం పరిశీలించారు. అనంతరం సాకరాశికుంట వద్ద నిర్మిస్తున్న కల్వర్టు అప్రోచ్ రోడ్డును పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

## కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

ఖానాపురం, డిసెంబర్ 13: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామినాయక్ అన్నారు. ఖానాపురం సొసైటీ ఆధ్వర్యంలో బుధరావుపేట, ధర్మారావుపేట, మనుబోతులగడ్డ, అశోక్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ వేణుకృష్ణ, వైస్ ఎంపీపీ ఉమారాణి, ఉపేందర్‌రెడ్డి, ఎంపీటీసీ విజయకర్‌రావు, సర్పంచ్ శ్రుతి, పూర్ణచందర్, కవిత, రవి, రాజు, కుమారస్వామి, తిరుపతి, అచ్యుతం, సీఈవో ఆంజనేయులు పాల్గొన్నారు.